హైదరాబాద్
19-8-2023
సంపుటి:08
సంచిక: 347
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole



## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కన్నుమూత

**1977లో చేరిక.. 1996-97లో కేంద్ర కమిటీలోకి**

**2007లో కేరళలో అరెస్టు**

**2009లో బెయిల్‌పై విడుదలై మళ్లీ అడవులకు..**

**ఆయనపై దేశవ్యాప్తంగా కేసులు.. రూ.కోటి రివార్డు**

**మృతిపై ప్రకటన చేయని మావోయిస్టు పార్టీ**

**మృతదేహం వీడియో సోషల్‌మీడియాలో వైరల్**

## సృజనాత్మకతకు పెద్దపీట వేయండి!

**ప్రజాప్రయోజనం లక్ష్యంగా పనిచేయండి**

**జీ-20 సదస్సులో ప్రధాని మోదీ పిలుపు**

గాంధీనగర్, న్యూఢిల్లీ, ఆగస్టు 18: ప్రజా ప్రయోజనం, వారి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సృజనాత్మక రంగానికి పెద్దపీట వేయాలని, సాంకేతికతను అందరూ సమానంగా అందిపుచ్చుకునేలా చూడాలని ప్రధాని నరేంద్ర మోదీ జీ-20 దేశాలకు పిలుపునిచ్చారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో నిర్వహించిన

**మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌లో**

# బలపడుతున్న బీసీ వాదం

### ఆసక్తి ఉన్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోండి

**- టి.పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి -**




ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, తుది నిర్ణయం సెంట్రల్ కమిటీదేనని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ 25 వేలు, ఓసీ రూ 50 వేలుగా దరఖాస్తు రుసుము నిర్ణయించామన్నారు. వచ్చిన దరఖాస్తులను ఎలక్షన్ కమిటీ, స్క్రీనింగ్ కమిటీ ద్వారా సెంట్రల్ కమిటీ అభ్యర్థుల ఎంపిక చేస్తుందని, ఇప్పటికే.. తామే అభ్యర్థులమని చెప్పుకున్నా అవి ఊహాగానాలేనని రేవంత్ క్లారిటీ ఇచ్చారు.

### జూటా క్రిష్ణారెడ్డి

**మునుగోడు టికెట్ నాదే అంటూ సెల్ఫ్ డబ్బా**

**రేవంత్ ప్రెస్ మీట్‌తో తేలిన చలమల్ల జూటా మాటలు**

- తప్పుడు సంకేతాలతో కార్యకర్తలను తనవైపు తిప్పుకోవాలని చేసిన ప్రయత్నం విఫలం
- ఇటీవల ప్రజా చైతన్య యాత్రకు జనాధరణ కరువు
- పలుమార్లు చలమల్లనోట బూతు పదాల ఆడియో లీకులు
- దూషనలు, దురుసు ప్రవర్తనల కారణంగా చలమల్లకు చెడ్డ పేరు !
- గ్రూపు రాజకీయాలకు ఆద్యం పోసిన కారణంగా మరో ఎఫెక్ట్
- వీటన్నింటి కారణంగా చలమల్ల రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకం




**మునుగోడు కాంగ్రెస్ పోల్ సర్వే ఫలితాలు**

- మొదటి ప్లేస్‌లో పున్న కైలాష్ నేత
- రెండవ ప్లేస్‌లో పాల్వాయి స్రవంతి
- మూడవ ప్లేస్‌లో చలమల్ల కృష్ణారెడ్డి
- కైలాష్, స్రవంతిల మధ్యనే టికెట్ పోటీ



*మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వినూత్న రీతిలో బీసీ వాదం బలపడు తుంది. ఓ సోషల్ మీడియా పోల్ సర్వే ఆధార ంగా పున్న కైలాష్‌నేతకు టికెట్ ఇవ్వాలని అత్యధిక ఓట్లు వేశారు. రెండవ స్థానంలో పాల్వాయి స్రవంతికి నమోదు అయ్యాయి. మూడవ స్థానంలో అతి తక్కువ ఓట్లు చలమల్ల కృష్ణారెడ్డికి నమోదు అవ్వడంతో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎవరి వైపు మొగ్గు చూపుతుందో సర్వేల బట్టి అర్థం చేసుకోవచ్చు.*

**ఉమ్మడి నల్లగొండ, ఆగస్టు 18 (సమసమాజం):**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయాలు రసవత్తరంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నిన్నటి వరకు చలమల్ల ప్రజాచైతన్య యాత్ర పేరుతో ప్రజలలోకి వెళ్లినా ప్రజాధరణ లేకపోవడంతో మధ్యలోనే నిలిపివేశారు. అంతకంటే ముందు కార్యకర్తల మీటింగ్‌లో తానే మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినని, మూడు నెలల్లో నియోజకవర్గ సమస్యలను తీర్చుతానని బాకాలు కొట్టారు. అయితే ఉపఎన్నికల వేళ చలమల్ల నోట బూతు మాటల ఆడియో లీక్, ఆ తరువాత ఇటీవల జర్నలిస్టును బూతుమాటలతో దూషనలు చేసిన తీరు పట్ల ప్రజలలో క్రమక్రమంగా వ్యతిరేకత చోటు చేసుకుంటుంది. దానితో పాటు గ్రూపు రాజకీయాలు చేయటం కారణంగా క్యాడర్‌లో భరోసా ఇవ్వలేకపోయారు. వీటి అన్నింటి ఫలితంగా ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌లో పోల్ సర్వే నిర్వహించగా చలమల్ల కృష్ణారెడ్డి మూడో స్థానంలో అతి తక్కువ ఓట్లు నమోదు స్పష్టం చేస్తుంది.

మరో వైపు మునుగోడు నియోజకవర్గంలో బీసీ వాదం బలపడుతున్నట్లుగా కనిపిస్తుంది. పున్న కైలాష్ నేతకు మద్దతు లభిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇదే జరిగితే మొదటిసారి మునుగోడు కాంగ్రెస్ తరపున బీసీ పోటీలో నిలుస్తారు. లేని పక్షంలో ఎప్పటిలానే ఓసీలకు టికెట్ కెటాయిస్తే మరోసారి పాల్వాయి స్రవంతి కి ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## వేల కోట్ల ప్రజాధనం లూటీ

**లక్ష కోట్ల వరకు అవినీతి సొమ్ము**

**నేరాలను వ్యవస్థీకృతం చేశారు**

**అందుకే గద్దె దింపాలని నిర్ణయించా**

**సీఎం జగన్‌పై జనసేనాని ఫైర్**



విశాఖపట్నం: "ప్రజలను నమ్మించి 151 అసెంబ్లీ స్థానాలు దక్కించుకున్న జగన్.. రాష్ట్రాన్ని ప్రజారంజకంగా పాలించకుండా రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశాడు. రూ.లక్ష కోట్ల మేరకు అవినీతి సొమ్మును పోగేశాడు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఆయన్ను గద్దె దింపేయాలని నిర్ణయించుకున్నా" అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. విశాఖ జిల్లాలో ఈ నెల 10న ప్రారంభించిన వారాహి యాత్ర శుక్రవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో వైసీపీ నేతలు ఇప్పటివరకు సుమారు 30 వేల ఎకరాలు సొంతం చేసుకున్నారని, వాటిని అభివృద్ధి చేసుకోవడానికి, పెట్టుబడులు రప్పించుకోవడం కోసమే విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించారని విమర్శించారు. అంతే తప్ప ఈ ప్రాంతంపై వారికి ఏమాత్రం ప్రేమ లేదని అన్నారు. ఒక్క రాజధానినే నిర్మించలేని ఈ ప్రభుత్వం మూడు రాజధానులు ఎలా నిర్మిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు వారు వెళ్లకపోవడానికి బలమైన కారణాలు ఉన్నాయన్నారు. రాయలసీమలో ఫ్యాక్షనిజం ఉందని, ఏ తేడా వచ్చినా తలకాయలు నరుకుతారని, అందుకే అక్కడికి వెళ్లలేదన్నారు. అలాగే కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి

2లో

## కమలదళం.. కదన వ్యూహం!



- **షెడ్యూల్ ప్రకటనకు ముందే 30-35 మంది అభ్యర్థుల ప్రకటనకు రంగం సిద్ధం**
- **త్వరలోనే మేనిఫెస్టో, ప్రచార, ఇతర ఎన్నికల కమిటీల ప్రకటన**
- **27న అమిత్‌షా పర్యటన సమయంలో ఎన్నికల వ్యూహాలకు తుదిరూపు**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల కదనరంగానికి కమలదళం సమాయత్తమైంది. ఒకవైపు పార్టీ సంస్థాగత పటిష్టత, పార్టీ గెలుపుకోసం అంకితభావంతో పనిచేసే నేతల ఎంపిక, వివిధ స్థాయిల్లో పార్టీ కమిటీల నియామకం.. మరోవైపు కేసీఆర్ సర్కార్ వైఫల్యాలు, ప్రజాసమస్యలపై ఉద్యమ కార్యాచరణ.. ఇంకోవైపు నెలాఖరులో విజయ సంకల్ప యాత్రల పేరిట రథయాత్రల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర బీజేపీలో గత సంప్రదాయానికి భిన్నంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే 30-35 మంది అభ్యర్థుల ప్రకటనకు రంగం సిద్ధం చేస్తోంది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల్లో నియోజకవర్గాల వారీగా పార్టీకి ఉన్న బలాబలాలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించి.. బలహీనంగా

2లో

# వేల కోట్ల ప్రజాధనం లూటీ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లో బలమైన నాయకులు ఉన్నారని, ఆ కారణంతో అటు పోలేదన్నారు. ఉత్తరాంధ్రలో రూ.లక్షల కోట్ల విలువైన సహజ సంపదతో పాటు అమాయకులైన ప్రజలు, చెప్పినట్టు వినే నాయకులు ఉండడంతో ఇక్కడికి వచ్చి పాగా వేశారని, ఇక్కడి సంపదను కొల్లగొడుతున్నారని పవన్ ఆరోపించారు. తండ్రి సీఎంగా ఉన్నప్పుడు అధికారం అడ్డం పెట్టుకొని జగన్ దోచుకున్నాడని తెలంగాణ ప్రజల్లో బాగా నాటుకుపోయిందని, అందుకే జగన్ వరంగల్ పర్యటనకు రైల్వే స్టేషన్‌లో దిగితే స్థానిక విద్యార్థులు రానీయకుండా వెనక్కి పంపించేశారని తెలిపారు. అనకాపల్లి జిల్లా నాతవరం మండలం భమిడకలొద్దిలో లేటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుకొని పోతున్నారని, సుమారు రూ.15 వేల కోట్ల విలువైన బాక్సైట్‌ను అక్రమంగా తవ్వుతున్నారని పవన్ ఆరోపించారు. దీని వెనుక ఇటీవల టీటీడీలో ఉన్నత పదవి నుంచి దిగిపోయిన వైసీపీ నేత కుటుంబ సభ్యులు ఉన్నట్టు సమాచారం ఉందన్నారు. ఇదంతా గిరిజనులను అడ్డం పెట్టుకొని, వందలాది చెట్లు నరికి, గిరిజన గ్రామాల్లో రహదారులు వేసి మరీ తరలించుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**తాడేపల్లిలోనే నేరాలు పెరిగాయి**

సీఎం జగన్ నాయకుడు కాదని, పక్కా వ్యాపారి అని, తన లాభం కోసం అందరినీ బెదిరిస్తాడని పవన్‌కల్యాణ్ ఆరోపించారు. అందుకే ఆయన పాలనలో నేరాల సంఖ్య పెరిగిపోయిందన్నారు. భూ దోపిడీ కోసం బెదిరించడం, చంపడం, కేసులు పెట్టడం వంటివి గతంకంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. విశాఖలో ఒక్క బార్ వద్దే రెండు నెలల్లో మూడు హత్యలు జరిగాయని, ఈ ప్రభుత్వం ప్రతిదీ తేలిగ్గా తీసుకుంటోందని ఆరోపించారు. జగన్ నివాసం ఉండే తాడేపల్లి పరిసరాల్లోను ఇటీవల నేరాల సంఖ్య పెరిగిందన్నారు. ఏపీలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైపోయారని తాను చెబితే మంత్రులతో తిట్టించారని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో ఆ విషయం నిజమేనని చెప్పినా ఇప్పటివరకు దానిపై కనీసం సమీక్ష కూడా చేయలేదని దుయ్యబట్టారు. చిత్తూరు ఎస్పీ కూడా తనను తప్పుబట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గతంలో బిహార్‌లో నేరాలు ఎక్కువని చెప్పేవారని, ఇప్పుడు ఏపీని చూపిస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ బలోపేతం కాలేదని, వ్యవస్థాగత లోపాలు ఉన్నాయని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్న విషయంపై మాట్లాడుతూ.. "నా పార్టీ గురించి మాట్లాడే అర్హత వారికి లేదు. వారి పార్టీ సంగతి వారు చూసుకోవాలి" అని పవన్ చెప్పారు. వైసీపీకి 30 మంది ఎంపీలు ఉన్నారని, ఢిల్లీకి వెళ్లి విశాఖ స్టీల్‌ప్లాంటుకు కేప్టివ్ మైన్స్ ఎందుకు అడగలేకపోతున్నారని ప్రశ్నించారు. వెళ్లినప్పుడల్లా సీబీఐ కేసుల కోసం బతిమల ాడుకుంటున్నారని, అందుకే ఏమీ అడగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీని వెనకేసు కురావడం లేదని, వారి తప్పులపైనా మాట్లాడానని గుర్తుచేశారు. ఎవరి పాలనలోనైనా తప్పులు ఉంటాయని, అయితే వైసీపీ దోపిడీ ముందు ఏ పార్టీ సరిపోదని అన్నారు. అ?ధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని పవన్ చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నింటా.. మోసమే!**

పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తామని చెప్పి కాలేజీలకు ఆ నిధులు ఇవ్వడం లేదని పవన్‌కల్యాణ్ ఆరోపించారు. ఎంత మంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పి, ఆ తర్వాత ఒక్కరికే అంటున్నారని.. ప్రతిదీ నమ్మించి మోసం చేయడమేనన్నారు. ఇష్టం వచ్చినంత కరెంట్ వాడుకోండి అని ఓ పక్క చెబుతూ.. మరోవైపు ఒక్క యూనిట్ అధికంగా వాడినా పథకాల్లో కోత పెడుతున్నారని, పింఛన్లు ఆపేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో విచిత్రమైన పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ నాయకుల అవినీతిపై మాట్లాడడానికి ఏ ఒక్కరూ ముందుకురావడం లేదన్నారు. యువత ఆలోచనలు ఒకలా ఉంటే.. నాయకులు మరోలా ఆలోచిస్తున్నారని, ఈ విషయం గమనించే వైసీపీ నేతలు ఇక్కడి సంపద దోచుకుంటున్నారన్నారు.

# మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కన్నుమూత

పెద్దపల్లి, మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు.. మల్లా రాజిరెడ్డి(70) అలియాస్ సాయన్న అలియాస్ మీసాల సత్తెన్న అనారోగ్య కారణాలతో మరణించారు. ఛత్తీసగఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా జబ్బగట్ట ఉసూరు బ్లాక్ దండకారణ్యంలో ఆయన చనిపోయినట్లు సమాచారం. ఆయన మృతదేహం వద్ద మావోయిస్టులు నివాళులు అర్పిస్తున్న వీడియో ఒకటి శుక్రవారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో వైరల్ కాగా, ఛత్తీసగఢ్ పోలీసులు ఆయన మరణాన్ని ధ్రువీకరించారు. అయితే, మావోయిస్టు పార్టీ మాత్రం రాజిరెడ్డి మృతిపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. తొలితరం మావోయిస్టు అయిన రాజిరెడ్డి.. కొండపల్లి సీతారామయ్య, గణపతి, సత్యమూర్తి, మల్లోజుల కోటేశ్వర్‌రావు తదితరుల సమకాలికుడు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాసపూర్ పంచాయతీ పరిధిలోని శాస్త్రులపల్లికి చెందిన మల్ల రాధమ్మ, వెంకట్‌రెడ్డి దంపతుల ప్ర?థమ కుమారుడు రాజిరెడ్డి. ఆయన విద్యాభ్యాసం అంతా మంథనిలోనే జరిగింది. ఇంటర్ వరకూ చదువుకున్న ఆయన.. విద్యార్థి దశలోనే ఆర్ఎసయూలో చేరారు. అప్పుడే రత్నమ్మతో ఆయనకు వివాహం జరిగింది. ఆ దంపతులకు ఒక కుమార్తె.. శ్రీలత అలియాస్ స్నేహలత ఉన్నారు. చదువుకునే రోజుల్లో విప్లవోద్యమాలకు ఆకర్షితులైన రాజిరెడ్డి.. కూతురు పుట్టిన కొద్దిరోజులకే 1977 ప్రాంతంలో అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో చేరారు. ఐదేళ్ల తర్వాత ఆయన భార్య రత్నమ్మ కూడా అడవిబాట పట్టారు. అప్పటినుంచి వారి కుమార్తె.. రాజిరెడ్డి తమ్ముడైన భీమారెడ్డి వద్ద పెరిగింది. 1996-97లో ఆయనను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు.

వివిధ రాష్ట్రాల్లో పలు హోదాల్లో పనిచేసిన రాజిరెడ్డి.. సంగ్రామ్, సాయన్న, మీసాల సత్తన్న, అలోక్, దేశ్‌పాండే వంటి పేర్లతో గుర్తింపు పొందారు. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్‌తో కూడిన మావోయిస్టుల నైరుతి ప్రాంతీయ బ్యూరోలో విప్లవోద్యమానికి ఇన్‌చార్జిగా ఉన్నారు. వ్యూహాలు రచించడంలో రాజిరెడ్డిది అందెవేసిన చేయి అని అంటారు. 1986లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌పై దాడి, ఖమ్మం జిల్లా కరకగూడెం స్టేషన్‌పై దాడి, ఆదిలాబాద్ జిల్లా తపాలాపూర్‌లో నలుగురి హత్య వంటి అనేక కేసుల్లో ఆయన నిందితుడు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య కేసులోనూ ఆయన నిందితుడుగా ఉన్నారు. ఉమ్మడి ఏపీలో పీపుల్స్‌వార్ చేసిన తొలి హత్య తపాల్‌పూర్ ఘటనలో కొండపల్లి సీతారామ య్యను ఏ1గా, రాజిరెడ్డిని ఏ2గా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనపై కోటి రూపాయల రివార్డు ఉంది.

# 86 స్థానాల్లో 'కారు' ఖరారు!

(మొదటి పేజీ తరువాయి)

జాబితా వెలువడే అవకాశమున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా 15%మంది సిట్టింగ్‌లకు టికెట్ లభించే అవకాశం లేదని నిర్ధారణ కావడంతో వీరిలో కొందరు అధినేతను కలిసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరికొందరు సిట్టింగ్‌లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు తదితరులను కలిసి ఒత్తిడి పెంచాలని భావిస్తున్నారు.

**వీరికి చాన్సున్నా కొనసాగుతున్న కసరత్తు**

ఆర్మూర్, పెద్దపల్లి, హుజూరాబాద్, తాండూరు, నకిరేకల్, ఆసిఫాబాద్ సీట్లలో సిట్టింగులకే మళ్లీ టికెట్ దక్కే అవకాశం ఉన్నా.. స్థానిక పరిస్థితుల నేపథ్యంలో కసరత్తు కొనసాగుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై సందిగ్ధత కొనసాగుతుండంతో సంగారెడ్డి అభ్యర్థి ఎంపిక కూడా కొలిక్కి రావాల్సి ఉంది.

- ములుగు, మధిర, సికింద్రాబాద్ కంటోన్మెంట్, జహీరాబాద్, బెల్లంపల్లి, ఖానాపూర్, జగిత్యాల, చొప్పదండి, రామగుండం, నర్సాపూర్, ముషీరాబాద్, అంబర్‌పేట, కల్వకుర్తి, నాగార్జునసాగర్, కోదాడ, ఇల్లందు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లపై తొలి జాబితాలోనే స్పష్టత వచ్చే అవకాశముంది.
- సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత, ఆసిఫాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే కోవాలక్ష్మి పేర్లు సీఎం పరిశీలనలో ఉండటంతో కొత్త రాజకీయ సమీకరణాలు తెరమీదకు వస్తున్నాయి.
- మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, చామకూర మల్లారెడ్డి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుల పేర్లు ఖరారైనప్పటికీ వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా బరిలోకి దింపే అంశాన్ని కూడా కేసీఆర్ పరిశీలిస్తున్నట్టు తెలిసింది.
- కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన సిట్టింగ్ లకు టికెట్లు ఇవ్వాలని కేసీఆర్ భావిస్తుండటం కూడా అభ్యర్థుల ఖరారు ప్రక్రియపై ప్రభావం చూపుతోంది.

**కమ్యూనిస్టులతో పొత్తు తేలితే రెండో జాబితా**

ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సీపీఎం, సీపీఐతో బీఆర్ఎస్ ఎన్నికల పొత్తు కుదిరే సూచనలు ఉన్నాయి. అయి తే వారితో చర్చలకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. దీనితో పాటు టికెట్ల కోసం నెలకొన్న తీవ్ర పోటీ, ఇతర పార్టీల నుంచి ఒకరిద్దరి చేరికలపై స్పష్టత వచ్చిన తర్వాత రెండో జాబితా విడుదలకు మార్గం సుగమం అయ్యే అవకాశం ఉంది. వేములవాడ, ఉప్పల్, స్టేషన్ ఘన్‌పూర్, జనగామ లాంటి కొన్ని నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బదులుగా పోటీ చేసే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. కమ్యూనిస్టులతో పొత్తు కుదిరితే మునుగోడు, భద్రాచలం స్థానాలను వదిలేయాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం.

# దరఖాస్తు చేసుకుంటేనే టికెట్

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలనుకునే వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్నవారి బలాలు, బలహీనతలపై సర్వేలు నిర్వహిస్తామని, ఆ తర్వాత సామాజిక సమీకరణలు, ఆశావహుల బలాబలాలు, ఇతర పార్టీల్లోని అభ్యర్థుల బలాబలాలను బేరీజు వేసుకుని పలు దశల్లో వడపోత జరిగిన అనంతరం అభ్యర్థి ఎవరనేది సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఆశావహుల దరఖాస్తులను ప్రదేశ్ ఎన్నికల కమిటీ, స్క్రీనింగ్ కమిటీలు కూడా పరిశీలిస్తాయని చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, ఏఐసీసీ కార్యదర్శులు వంశీచందర్‌రెడ్డి, సంపత్‌కుమార్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్‌లతో కలిసి ఆయన పార్టీ దరఖాస్తు పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు గాంధీభవన్‌లో ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, దరఖాస్తు రుసుమును ఎస్సీ, ఎస్టీలకు రూ.25 వేలు, ఇతర వర్గాలకు రూ.50 వేలుగా నిర్ణయించినట్టు రేవంత్ చెప్పారు. ఒకవేళ ఈనెల 25 తర్వాత ఎవరైనా పార్టీలో చేరి టికెట్ అడిగితే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

**అభ్యర్థులను పార్టీ ఖరారు చేస్తుంది..**

గెలుపు ప్రాతిపదికన మాత్రమే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. దరఖాస్తుల స్వీకరణతో అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం ప్రారంభమైందని, తాము అభ్యర్థులమని ఎవరైనా చెప్పుకున్నా, ఫలానా వ్యక్తి అభ్యర్థి అంటూ తనతో సహా ఎవరైనా ప్రకటించినా, అభ్యర్థులు ఖరారయ్యారంటూ మీడియాలో వార్తలు వచ్చినా వాటిని పట్టించుకోవద్దని, అవన్నీ వాస్తవం కాదని స్పష్టం చేశారు. టికెట్ల విషయంలో ఎవరూ పార్టీ కార్యకర్తలను తప్పుదోవ పట్టించవద్దని కోరారు.

# సృజనాత్మకతకు పెద్దపీట వేయండి!

(మొదటి పేజీ తరువాయి)

జీ-20 ఆరోగ్య శాఖ మంత్రుల సమావేశంలో శుక్రవారం ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. భవిష్యత్తులో కరోనా తరహా రోగాలు సంభవిస్తే ఆరోగ్య అత్యవసర పరిస్థితి ద్వారా వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాగా, ఆర్థిక రంగంలో ఎవరూ ఊహించని నూతన శకం దిశగా భారత్ దూసుకుపోతోందని ప్రధాని మోదీ 'లింక్డ్ఇన్'లో పేర్కొన్నారు. సమాన, సామూహిక శ్రేయస్సు లక్ష్యంగా 2047 నాటికి అభివృద్ధి చెందడం ఖాయమని తెలిపారు. గ్రామాలు, తహసీల్, జిల్లాల స్థాయిలో అభివృద్ధి దీపం వెలగాలని, అప్పుడే 2047నాటికి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న 'వికసిత్ భారత్' సాకారమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి చెందిన జిల్లా పంచాయతీ పరిషత్ సభ్యులతో వర్చువల్‌గా నిర్వహించిన 'క్షేత్రీయ పంచాయతీరాజ్ పరిషద్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సామూహిక ఉద్యమం గా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ దొంగలను తరిమికొట్టండి

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు సేవ చేయడానికా.. షేవ్ చేయడానికా అని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ కొండలకు బోడిగుండు కొట్టించేస్తున్నారని, రుషికొండను కూడా వదల్లేదన్నారు. పరిపాలన అంటే దోచుకోవడం కాదని, సేవ చేయడమన్నారు. రేపు జరిగే ఎన్నికలు పేదవాడికి, పెత్తందారులకు మధ్య అంటూ సైకో సీఎం ప్రచారం చేస్తున్నాడని, ఇక పేదవాడి దగ్గర ఉన్న గోచి కూడా లాగేస్తాడని విమర్శించారు. "అప్పుల ఊబిలో కూరుకుపోయిన మీకు సీఎం నొక్కే బటన్ వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా? అన్ని వ్యవస్థలను నాశనం చేశారు. పంటలకు గోదావరి నీరు ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. పంటలు సాగు చేసేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పేదవాడికి న్యాయం చేస్తానని చెప్పి వారిని జగన్ నిలువుదోపిడీ చేస్తున్నాడు. ప్రజల ఆస్తికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చే పట్టాదారు పాస్ పుస్తకంలో జగన్ బొమ్మ ఎందుకు? నీ అబ్బ సొమ్మా.. నీ తాత ఇచ్చాడా ఆ ఆస్తి? వాటిపై మీ బొమ్మలు వేసుకునే హక్కు నీకు ఎవరిచ్చారు? ఎన్టీఆర్ బొమ్మ చూస్తే స్ఫూర్తి వస్తుంది. ఈయన బొమ్మ చూస్తే విరక్తి కలుగుతుంది. నా ఎస్సీలు, నా బీసీలు అని అంటున్నాడు. వారిని చంపేసి డోర్ డెలివరీ చేస్తున్నారు" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**జగన్ రాష్ట్రానికి కేన్సర్ గడ్డ**

"జగన్ రాష్ట్రానికి పట్టిన కేన్సర్ గడ్డ. అది తొలగించుకుకోపోతే రాష్ట్రానికే ప్రమాదం. తల్లిని చూస్తున్నాడా? కుర్చీలో కూర్చుంటే లాగేశాడు. చెల్లిని ఉపయోగించుకున్నాడా లేదా? చిన్నమ్మ తాళి తెంచేశాడా లేదా? ఇటువంటి వ్యక్తి వేరే వ్యక్తుల గురించి విశ్వసనీయతంటూ మాట్లాడతాడు. విభజన చట్టం, ప్రత్యేక హోదా అంటూ ఎన్నో మాటలు మాట్లాడి అన్ని ఎంపీ స్థానాలూ ఇమ్మని అడిగాడు. మీరు ఇచ్చారు. వాటిని ఉపయోగించుకుని తనపై ఉన్న కేసులు మాఫీ చేసేందుకు లాబీయింగ్ చేసుకుంటున్నాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను జగన్ నేరవేర్చాడా? కడప స్టీల్‌ప్లాంట్ వచ్చిందా? రైల్వే జోన్ వచ్చిందా? ఒక్కచాన్స్ అంటూ వచ్చాడు. ముద్దులు పెట్టాడు. కాళ్లు పట్టుకుని బతిమాలాడు. అధికారం చేపట్టిన తరువాత ప్రజలను పిడిగుద్దులను గుద్దుతున్నాడు. రాష్ట్రాన్ని లూటీ చేసి మీ జీవితాలను అంధకారంలోకి నెట్టేశాడు." అని చంద్రబాబు మండిపడ్డారు.

**కొబ్బరికి పూర్వవైభవం తీసుకొస్తా**

"మీ పిల్లలకు భవిష్యత్‌కు బంగారుబాట వేస్తా. కొబ్బరి రైతుల ఆదుకునే బాధ్యత నాది. నేను సీఎంగా ఉన్నప్పుడు కొబ్బరి ధరలు పతనమైతే కొనుగోలు చేశానా లేదా? రైతుల కోసం ప్రత్యేక పాలసీ తీసుకువస్తాం. ఎంఎస్పీ ఇప్పిస్తాం. పరిశ్రమలు ఏర్పాటు చేస్తాను. ఆక్వారంగాన్ని ఆదుకునే బాధ్యత నాపై ఉంది. ఈ సీఎం పాలనకు ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడింది" అని అన్నారు. "బీసీల్లో ఉన్న 150 ఉపకులాలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకువెళ్తా. బీసీల కోసం ఓ చట్టాన్ని తీసుకువచ్చి మీ కులాలను అభివృద్ధి చేస్తా. నిధులు ఇచ్చి ఆదుకుంటా. పోలీసులకు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేస్తా. టీడీపీ అధికారంలోకి వస్తే పీఆర్సీ ప్రకటిస్తా. బీసీ కులాలకు ఏమాత్రం అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం చేస్తాను. చేనేత కార్మికుల కోసం టీడీపీ కృషి చేస్తుంది. రేపు కులం, మతం పేరుతో మీ ముందుకు వస్తారు. ఓట్లు అడుగుతారు. వేస్తే రాష్ట్రాన్ని ఉత్తరకొరియాగా మార్చేస్తారు" అని చంద్రబాబు హెచ్చరించారు.

# కమలదళం.. కదన వ్యూహం!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సీ, డీ స్థానాల్లో ముందుగా అభ్యర్థులను ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. తద్వారా క్షేత్రస్థాయి నుంచి పట్టుపెంచుకోవడానికి, గెలిచే అవకాశాలు ఎక్కువగా నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు అవకాశం ఏర్పడిందని పార్టీనేతలు చెప్తున్నారు. అదే తరహా వ్యూహాన్ని ఇక్కడా అమలు చేసే యోచన ఉన్నట్టు వివరిస్తున్నారు.

**నేడు రాష్ట్రానికి 119 మంది బీజేపీ ఎమ్మెల్యేలు**

తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లకు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ అధినాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా బీజేపీకున్న 1,200 మంది ఎమ్మెల్యేల్లో 560 మందిని ఎంపికచేశారు. వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 119 మంది వారంపాటు తెలంగాణలో ఒక్కో నియోజకవర్గంలో ఒకరు చొప్పున పర్యటించి పార్టీ బలాబలాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించి జాతీయ పార్టీకి నివేదిక ఇస్తారు. వారి పర్యటన ముగియగానే రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుంచి పోరు యాత్రలను చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. అలంపూర్ జోగులాంబ ఆలయం, భద్రాచలంలోని సీతారామ ఆలయం, బాసరలోని సరస్వతి ఆలయం నుంచి వీటిని ప్రారంభించే అవకాశముంది. ఓవైపు ఈ యాత్రలను కొనసాగిస్తూనే.. పార్టీపరంగా ఎన్నికల వ్యూహాలను, కార్యాచరణను సిద్ధం చేయడం, అమలు కోసం మేనిఫెస్టో, ప్రచార, ఇతర కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

**కీలకంగా అమిత్‌షా పర్యటన**

ఈ నెల 27న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం పర్యటనను పార్టీ నాయకత్వం సవాల్‌గా తీసుకుంది. ఈ పర్యటన సందర్భంగా కోర్‌కమిటీ, ముఖ్య నేతలతో అమిత్‌షా భేటీ అయి ఎన్నికల వ్యూహాలు, కార్యాచరణకు తుదిరూపు ఇస్తారని.. రాష్ట్ర పార్టీకి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. అమిత్‌షా రాష్ట్ర పర్యటన తర్వాత పార్టీపరంగా కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయని అంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా ప్రజా సమస్యలపై ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేపట్టిన బీజేపీ.. తిరిగి ఈ నెల 23, 24, 25 తేదీల్లో తదుపరి దశ పోరాటాలను కొనసాగించాలని నిర్ణయించింది.

# ఎస్సారెస్పి కెనాల్ మరమ్మత్తులు చేపట్టాలని కాంగ్రెస్ ధర్నా

**జగిత్యాల, సమ సమాజం:** ఎస్సారెస్పి డి 83 కాలువకు వెంటనే మరమ్మత్తులు చేసి ఎండపెల్లి,వెల్గటూర్ మండల రైతాంగానికి సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎండపెల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు రోడ్డుపై బైటాయించి ధర్నా,రాస్తారోకో చేపట్టారు,అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ధర్మారం వద్ద ఉన్నటువంటి డి 83 కాలువ కొట్టుకుపోవడం జరిగిందని,ఎస్ఆర్ఎస్పి కాలువ కింద ధర్మపురి నియోజక వర్గంలోని వందలాది ఎకరాలు రైతులు సాగు చేసుకోవడం జరుగుతుందని,వర్షాకాలం ముందుగానే కాలువలకు సంబంధించిన మరమ్మతుల పై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో ఒక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మంత్రి ఈశ్వర్ పైన ఉంటుందని డి 83 కాలువకు సంబందించి మరమ్మత్తులు ఇప్పటివరకు పూర్తి చెయ్యకపోవడం వల్ల కొంత మంది రైతులు పంట సాగు చేసుకోకుండా పొలాలను బీడుగా ఉంచుకోవడం జరిగిందని,మరికొంతమంది మరమ్మత్తులు పూర్తి చేసి నీళ్లు ఇస్తారేమోనని ఆశపడి పంటను సాగు చేసుకుంటే వారికి నీళ్లందని పరిస్థితి ఏర్పడిందని,ఎమ్మెల్యేగా, విప్ గా,మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంత రైతాంగానికి ఇరిగేషన్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారి పైన ఉంటుందని, వెంటనే డి 83 కాలువకు మరమ్మత్తులు పూర్తి చేసి ఒక వారం రోజుల లోపల నీరు అందించాలని లేనిపక్షంలో ఎకరాకు పది వేల రూపాయలు చొప్పున సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కాళేశ్వరం లిఫ్ట్ లో మన నీళ్ల వాట ఎంతో మంత్రి చెప్పాలని,పత్తిపాక రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి నీళ్ళు ఇస్తామని చెప్పి దాని గురించి ఇప్పటి వరకు స్పందన లేదని,వారం లోపల నీటి సమస్యను పరిష్కరించకపోతే రైతాంగం పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్,ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, సర్పంచ్ మురళి,ఉప సర్పంచ్ కుమార స్వామి,ఉప సర్పంచ్ సందీప్,ఎంపిటిసి మజుల,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణు,గెల్లు శ్రీనివాస్,రమేష్, పోలోజు శ్రీనివాస్, వెంకటేష్,మహేష్, శ్రావణ్, మల్లేష్, లక్ష్మణ్,రాజయ్య,తిరుపతి,వెంకట స్వామి, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణ ఉపయోగపడుతుంది.

**జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్.**

**జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్**



**జగిత్యాల, సమ సమాజం:** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం, శిక్షణ కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుక్రవారం జిల్లా లో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ లో ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ భాస్కర్ స్వయంగా ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏమైనా అల్లర్లు సంభవించినప్పుడు అల్లరి మూకలను చెదరగొట్టడానికి వజ్ర వెహికల్ ని ఉపయోగించే విధానాన్ని వజ్రా వెహికల్ ఉపయోగించి అల్లరి మూకలు చదరగొట్టడాన్ని కి సంబంధించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు. ఈ శిక్షణలో డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, రవింద్రకుమర్, రఘు చందర్ , ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ రామక్రిష్ణ , వేణు సి.ఐ లు ఎస్.ఐ లు రిజర్వ్ ఎస్సై లు , సివిల్, ఏ.ఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

**చందుర్తి ఆగస్టు 18 :పృథ్వి ప్రతినిధి :** మండలంలోని జోగాపూర్ గ్రామంలో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం గౌడ కుల సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జెడ్పిటిసి నాగం కుమార్ విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న పేదవర్గాల ఆశా జ్యోతి అని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి వెల కట్టలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గణేష్,సర్పంచ్ పర్శరాం తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



**బీమారం సమ సమాజం:** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రము లో గౌడ సంగాలు మరియు బహుజన సంఘాల ఆధ్వర్యంలో బహుజనుల విప్లవ వీరుడు బహుజనుల ఆరాధ్యుడు సర్వాయి సర్ధార్ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బహుజనవాదులు భీమారం మండల పరిధిలోని గౌడ కుల పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు పాపన్న గౌడ్ ఆశయ సాధనకు సమయం ఆసన్నమైనదనిఅని దళిత బహుజన వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి దళిత బహుజన రాజ్యాన్ని స్థాపించడమే పాపన్నగౌడ్ నిజమైనన నీవాల్లని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల గౌడ కుల నాయకులు గుగ్గిళ్ళ రవి గౌడ్ తెలంగాణ గల్ఫ్ జేఏసీ అధ్యక్షులు ఉత్కం శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ భీమారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు తిరుపతి సిపిఐ పార్టీ జిల్లా నాయకులు మునుగూరి హనుమంతు భీమారం ఎంపిటిసి పల్లి అర్జున్ భీమరం గౌడ సంఘం అధ్యక్షులు ఒల్లాల నరేష్ గౌడ్ ఉతకం మహేష్ గౌడ్ రఘు విజయ్ మల్లేశం గౌడ్ శర్వానంద్ గౌడ్ లింగ గౌడ్ మారుతి గౌడ్ దళిత బహుజన వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీసీ జేఏసీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు సన్మానం.



**జగిత్యాల టౌన్/సమ సమాజం:** టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్,గ్రంధాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత ల చేతుల మీదుగా సన్మానించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి ఉత్సవాలు జరిగాయి. .బీసీల సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్ ఆదర్శ బీసీల నేతగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సాయి బాబా,జిల్లా బీసీ,కుల సంఘాల నాయకులు ,ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

**జగిత్యాల,సమ సమాజం:**జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత ,జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషా,జిల్లా లైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్ర శేకర్ గౌడ్ ,అదనపు కలెక్టర్ బి ఎస్ లత ,జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయి బాబా ,టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ,ఆనంద్ గౌడ్ ,గౌడ సంఘం నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల, సమ సమాజం:** బహుజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మంత్రి కొప్పుల ఈశ్వర్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్ణాల సంక్షేమానికి పోరాడిన సర్వాయి పాపన్న జయంతి ని అధికారికంగా నిర్వహించాలని గత 30 సంవత్సరాలుగా బహుజనులు పోరాడుతున్నారు. కానీ, సమైక్య పాలనలో పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు నాటి పాలకులకు మనసు రాలేదని విమర్శించారు.బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామని ఈసందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ కృష్ణారావు మృతి పత్రిక రంగానికి తీరనిలోటు

**పూర్వ ఆంధ్రభూమి పాత్రికేయుల సంతాపం**

**జగిత్యాల,సమ సమాజం:**దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి సంస్థల్లో బ్యూరో చీఫ్ గా పనిచేసిన బాధ్యతలు నిర్వహించిన సీనియర్ పాత్రికేయులు సిహెచ్ఎంవి కృష్ణారావు ఆకస్మిక మృతి పత్రిక రంగానికి తీరనిలోటని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పూర్వ ఆంధ్రభూమి పాత్రికేయులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో కృష్ణారావు చిత్రపటానికి పూలమాలవేసి పాత్రికేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు ఆకస్మిక మృతి పట్ల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు, పూర్వ ఆంధ్రభూమి పాత్రికేయులు ఎన్. జయపాల్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఐజేయు నాయకులు కొప్పెర లక్ష్మారెడ్డి, బద్దం నారాయణ రెడ్డి, సారంగపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాలగిరి శ్రీనివాస్ రెడ్డితో పాటు పూర్వ ఆంధ్రభూమి జర్నలిస్ట్ లు సౌడాల కమాలకర్, నాయిని శ్రీనివాస్, దూడం శ్రీశైలం, జలందర్, సత్యానంద్ లు కృష్ణా రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఏజెఆర్ సేవ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



**వలిగొండ సమ సమాజం:**వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామానికి చెందిన గూడూరు పాండురెడ్డి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు వాట్సప్ గ్రూప్ లో చూసిన వెంటనే స్పందించి ఆ కుటుంబ సభ్యులకి ఫోన్ చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఏ జె ఆర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10000 పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ఫలితాలు భిన్నంగా వచ్చిన ఏఎన్ఎం లకు అండగా ఉంటా

**నేను ఎమ్మెల్సీగా 2025 వరకు ఉంటా**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

**జగిత్యాల టౌన్/ సమ సమాజం:** రాబోయే 2023 అసెంబ్లీ ఎన్నికలు నాకు భిన్నంగా వచ్చిన కాంట్రాక్ట్ ఏఎన్ఎం లకు అండగా ఉండి పోరాటం చేస్తానని, రాజకీయాల నుంచి తాను అంత ఈజీగా పోయేటోడిని కాదని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నిరవదిక సమ్మె చేపట్టిన సెకండ్ ఏఎన్ఎం లకు జీవన్ రెడ్డి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఏఎన్ఎంల ఉద్యోగాల క్రమబద్ధీకరణ బాధ్యత తానే తీసుకుంటానని తెలిపారు. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భిన్నంగా వచ్చినా కూడా 2025 మార్చి వరకు తాను ఎమ్మెల్సీగా ఉంటానని చెబుతూ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేసేవరకు అండగా ఉండి పోరాటం చేస్తానన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in